16

# కీర్తనలు:
# యూదుల కీర్తనల పుస్తకం

**చదువవలసిన అధ్యాయాలు:** 1, 2, 8, 14, 15, 19, 22, 23, 32, 37, 42, 46, 51, 73, 90, 100, 110, 121, 122, 127, 136, 137, 139, 148.

### శీర్షిక

కీర్తనలు అనేదానికి హెబ్రీ పదం యొక్క అర్థం "స్తుతుల పుస్తకము." ఈ పేరు *psalmos* అనే గ్రీకు పదంనుండి వచ్చింది, దానికి ప్రాథమికంగా "పాటలు" అని అర్థం.

### పూర్వ చరిత్ర

కీర్తనలు ఇశ్రాయేలీయుల ప్రార్థన, పాటల పుస్తకం. అది బహిరంగ వ్యక్తిగతమైన ఆరాధనకు ఉపయోగింపబడింది. ఆది సంఘము తన ఆరాధనలో ఈ కీర్తనల్లో కొన్నింటిని ఉపయోగించియుండవచ్చు (ఎఫెసీయులకు 5:19). కీర్తనలు 19, 23, 100 ఆధారపడిన పాటలను మనం పాడతాం.

కీర్తనలు వేల సంవత్సరాల క్రిందట వ్రాయబడినా, అవి శాశ్వతమైనవి. నిరాశ యొక్క లోతులు, ఆనందం యొక్క ఎత్తులను అవి తెలుపుతాయి. తన దేవునితో రచయిత యొక్క సంబంధాన్ని అవి ఎల్లప్పుడు మాట్లాడతాయి. నేడు మన హృదయాల్లో అవి స్పందన కలిగిస్తూ అనేకమంది క్రైస్తవులకు పాత నిబంధనలో ప్రియమైన పుస్తకమైయుంది.

ఈ గ్రంథం పద్య కావ్యంలో వ్రాయబడింది. యూదుల పద్య కావ్యం ప్రాసతో వ్రాయబడలేదు, లయ లేక తాళముతో వ్రాయబడింది. వారి పద్యము సమాంతరాన్ని ఉపయోగించింది. బహు సామాన్యమైన సమాంతరాలలో రెండింటిని – *synonymous parallelism* (యిందులో రెండు లైన్లు అదే విషయాన్ని వేరైన మాటల్లో చెప్తుతుంది; కీర్తన 19:1, 2 గమనించు) మరియు *antithetic* parallelism (యిందులో ఒక లైను ఆలోచనను వ్యక్తం చేస్తుంది, తరువాత లైను నాణెం యొక్క రెండవవైపు యివ్వబడింది; కీర్తన 1:6 గమనించు).

దావీదు కీర్తనల గ్రంథమని సాధారణంగా మనం అనుకుంటాం. దావీదు "ఇశ్రాయేలీయుల మధుర గాయకుడుగా" తెలియబడ్డాడు (2 సమూయేలు 23:1; లూకా 20:42ను కూడ చూడు). కీర్తనలకు ముందున్న నోట్సు ప్రకారం, దావీదు కీర్తనల్లో కనీసం సంగం కీర్తనలు రచించినా, మోషే, దావీదు యొక్క ముగ్గురు సంగీతపు నాయకులతో పాటు అనేకమంది రచయితలు కీర్తనలను రచించారు

(1 దినవృత్తాంతములు 15:16–20; 16:37–42), సొలొమోను కూడ. కీర్తన 1, 119 సెప్టూజెంట్ ఎజ్రాకు ఆరోపిస్తుంది. అతడే చివరిగా వాటిని సమకూర్చినవాడు కావచ్చు.

కీర్తనలు రాకముందు నోట్సు ఎక్కడ ఆరంభమయ్యిందో మనకు తెలియదు. అయితే అది సెప్టూజంట్‌కు ముందటిది. అది దైవప్రేరేపితం కాకపోయినా, ఎక్కువ నోట్సు సంగీత దర్శకత్వానికి సంబంధించింది. నోట్సులో తేటగా లేనివి పరిచయంలోని ఛాయలకు సంబంధించినవై కావచ్చు. కొన్నిసార్లు సంగీత దర్శకత్వం కీర్తనలోనే ఉండవచ్చు; "సెలా," అనేది ఆపడాన్ని సూచించవచ్చు.

**అవుట్‌లైన్**

కీర్తనలు అయిదు పుస్తకాలుగా విభజింపబడ్డాయి. నీ బైబిలు దీన్ని సూచించక పోయినట్టయితే, ప్రతి భాగంలోని చివరి కొన్ని వచనాలను తనిఖీ చేయి. ప్రతి భాగము ఈలాటి మాటలతో ముగించబడుతుంది: "ఇశ్రాయేలు దేవుడైన యెహోవా స్తుతించ బడును. ..."

I. 1–41 (ప్రధానంగా దావీదు కీర్తనలు?).

II. 42–72 (ప్రధానంగా చరిత్ర కీర్తనలు?).

III. 73–89 (ప్రధానంగా వైదిక కర్మ కీర్తనలు?).

IV. 90–106 (ప్రధానంగా చెరకు ముందటి కీర్తనలు?).

V. 107–150 (ప్రధానంగా చెర, పునరుద్ధరణ కీర్తనలు?).

కీర్తనల్లో పలు రకాలైన భాగాలున్నాయి (25, 34, 37, 111, 112, 145) వంటి ఎక్రోస్టిక్ కీర్తనలున్నాయి; మొదటి లైను యొక్క మొదటి మాట హెబ్రీ అక్షరమాలలో తొలి అక్షరంతో ఆరంభమౌతుంది, మరియు ప్రతి లైను తరువాత అక్షరంతో ఆరంభమౌతుంది. కీర్తన 90నుండి 100వరకు యూదుల తొలి కీర్తనల పుస్తకంలో ఉండియుండవచ్చు. హల్లెల్ (లేక "స్తుతి") కీర్తనలు (113–118, 136) పస్కా పండుగ సమయంలో ఉపయోగించబడతాయి. (యేసును ఆయన శిష్యులును చివరి రాత్రి భోజన సమయంలో పాడింది వీటినుండి అయ్యుండవచ్చు). "డిగ్రీ" (లేక "Ascent") అంగీకారపు కీర్తనలు (120–134) యెరూషలేమునకు తిరిగి వచ్చే యాత్రికులచే వాడుకలో ఉంటాయి. రచన హల్లెలూయా పాటలతో ముగిస్తుంది (146–150). "హల్లెలూయా" అంటే "దేవునికి స్తుతి."

కీర్తనలు సహజంగా వర్గముల ప్రకారం చదువబడతాయి: రాజుకు సంబంధించిన

కీర్తనలు (కీర్తన 2 లాటివి), చారిత్రక కీర్తనలు (66), సృష్టి గీతములు (8), దేవుని వాక్యమును మహిమపరచు కీర్తనలు (119), మారుమనస్సు కీర్తనలు (51), కృతజ్ఞత స్తుతి గీతములు (103), వగైరాలు. 58 వంటి పగతీర్చుకొను కీర్తనలను మనం డీల్ చేయడం కష్టమైయుంటుంది. ఈ కీర్తనలను గూర్చి నీవు గుర్తించుకొనవలసిన విషయాలు (1) కీర్తనల గ్రంథం పాత నిబంధనలోనిది (2) కీర్తన రచయిత పగతీర్చుకొనే సమాచారం దేవుని చేతిలో విడిచిపెడతాడు; అతడు చట్టాన్ని తన చేతిలోనికి తీసికొనడు.

**కీర్తనలనుండి పాఠాలు**

నేటి ఆరాధన కొరకైన ఆదేశాలకొరకు మనం క్రొత్త నిబంధనకు వెళ్లవలసియున్నా, ఆరాధన యొక్క ఆత్మ (తత్వం) ఎలా ఉండాలో కీర్తనల గ్రంథం తెలియజేస్తుంది. నిజమైన ఆరాధన కేవలం ఉత్సవం మాత్రమే కాదు, దేవునితో కలిగిన *బాంధవ్యం* మరియు దేవునియందలి *జీవితానికి* సంబంధించింద్దై, వాటిమీద ఆధారపడునదైయుంటుంది (కీర్తన 84; యోహాను 4:23, 24).

గద్యం కాదు పద్యమని మనం కీర్తనలను వర్గీకరించినా, పాత నిబంధనలోని మరి ఏ యితర గ్రంథం కంటెను క్రొత్త నిబంధనలో కీర్తనల గ్రంథానికి ఎక్కువ రెఫరెన్సులున్నాయి. క్రొత్త నిబంధనలో పాత నిబంధననుండి తేబడిన 283 కొటేషన్లలో, కీర్తనలలోనుండి 116 ఉన్నాయి.

వీటిలో అత్యంత ప్రధానమైనవి మెస్సీయాకు సంబంధించిన రెఫరెన్సులు (లూకా 24:44 గమనించు). తక్కిన విషయాలన్నిటిలో, యేసు యొక్క కుమారత్వాన్ని గూర్చియు (2:7), ఆయన పరిచర్యను గూర్చియు (40:7, 8), ఆయన పరిచర్య (69:9), ఆయన నిరాకరింపబడడాన్ని గూర్చియు (118:22), ఆయన అప్పగించబడడం (41:9) గూర్చియు ఉన్నాయి. కీర్తన 22లో ఆయన మరణం వర్ణించబడింది, 34:20 మరియు 69:21లో వివరాలు యివ్వబడ్డాయి. ఆయన పునరుత్థానానికిని (16:8–10), ఆరోహణానికిని (24:7–10; 68:18), మహిమపరచబడడానికిని (110:1), మరియు ఏలుబడికిని (8:6) రెఫరెన్సులున్నాయి.

---

## "నీవు నన్నేల విడనాడితివి?" (కీర్తన 22)

"నీవు నన్నేల విడనాడితివి?" అన్న మాటలు వినగానే అవి క్రీస్తు సిలువపై పలికిన మాటలని నీవు తలంచుతావనడంలో సందేహం లేదు, అయితే ఈ మాటలు కీర్తన 22 మొదటి వచనంలోనుండి వచ్చిన మాటలని (గుర్తుంచుకోవాలి). *కీర్తనల్లో మరి దేనికంటెను 22వ కీర్తనలోని ఎక్కువ లైన్సు యేసువారికి వర్తిస్తాయి.* కీర్తనలు 22, 23, 24 ప్రభువైన యేసును గూర్చి తెలిపే మూడు కీర్తనలని తరచుగా తలంచబడతాయి: సిలువ (22), వంకర (23), కిరీటము (24).

కీర్తన 22ను మూడు కోణాలనుండి సంధింపవచ్చు: (1) ఈ కీర్తన వ్రాసిన దావీదు యొక్క దృష్టినుండి; (2) ఈ కీర్తన యొక్క షరత్తులను సంపూర్ణంగా నెరవేర్చిన *యేసువారి*

దృష్టినుండి; (3) ఎవరికొరకు ఈ కీర్తన దాఖలు చేయబడిందో (రోమా 15:4) అట్టి మన దృష్టినుండి.

I. శ్రమానుభవాన్ని గూర్చిన సందేశం.
   A. దాదాపుగా సౌలుచే హింసింపబడుతుండిన కాలంలో దావీదు సమస్యలు (1–21 వచనాలు).
      1. ప్రాథమికంగా కీర్తనల్లో మూడు సమస్యల ప్రసంగం ఉంది; దావీదు ఈ మూడింటిని మాట్లాడుతాడు:
         ఎ. దేవునిచే విడనాడబడిన స్థితి (1 వ.; 6–8, 11, 19 వచనాలు చూడు).
         బి. భౌతికమైన (మరియు ఆత్మసంబంధమైన?) అస్వస్థత (14, 15, 17 వచనాలు).
         సి. బలమైన శత్రువుల హింస (6–8, 12, 13, 16–18 వచనాలు).
      2. దావీదు కలవరపడినప్పటికీ అతడు తన విశ్వాసాన్ని కోల్పోలేదు. మొదటి 21 కీర్తనలలో దావీదు దృష్టి అంతా దేవునికి తన కష్టాలకు నడుమ ఊగిసలాడింది.
   B. దావీదు స్తుతించుట, దేవుడు అతని విన్నపం ఆలకించిన తరువాత కావచ్చు (22–31 వచనాలు).
      1. దేవుడు తనను దీవించిన దానికొరకు స్తుతి:
         ఎ. దావీదు "సమాజము మధ్య ఆయనను స్తుతించి," యితరులు ఆయనను స్తుతించునట్లు ప్రోత్సహించుతాడు.
         బి. అతడు ఆయన దీవెనలను పంచుకుంటాడు.
         సి. ఇతరులు విశ్వసించేలా చేయబడతారు.
      2. కీర్తన దుఃఖ పరిస్థితిలో ఆరంభమౌతుంది (*"ఎందుకు?!"*). తిరిగి నమ్మికయందు ముగిస్తుంది ("ఆయన దాన్ని జరిగించాడు").
   C. మనకు ఒక పాఠం: బాధలు మన జీవితంలో ప్రవేశించినప్పుడు, "దేవుడు మనలను విడనాడినట్టు" మనం భావించవచ్చు; కాని దేవుడు ఎల్లప్పుడు అక్కడే ఉన్నట్టు మనం ఎరుక గలిగియుండాలి – మన యిబ్బందుల మధ్యలో సహా (కీర్తన 46:1). నీవు నీ విశ్వాసాన్ని కోల్పోకుండ ఉంటే, మనకు విజయం కలుగుతుంది.

II. రక్షణను గూర్చిన సందేశం.
   A. ఈ కీర్తన యొక్క మొదటి లైన్ యివ్వబడినప్పుడు, లేఖనాలు ఎరిగినవారి మనస్సుల్లోనికి కీర్తన అంతయు తేబడుతుంది.
   B. కీర్తన 22 మొదటి బారును యేసువారు ప్రతిధ్వనింపజేసినప్పుడు,

కీర్తనలోని బాధను మాత్రమే కేవలం ఆయన మాటలాడకపోయి ఉండవచ్చు, ఆ కీర్తన వాగ్దానాన్ని సహా పలికియుండవచ్చు (1 పేతురు 1:11).

1. యేసువారి బాధ యొక్క తేటైన రూప చిత్రాన్ని ఈ కీర్తన యిస్తుంది.
    ఎ. ఆయన కాళ్లును చేతులును పొడవబడడం (16 వ.; లూకా 23:33; 24:36–40; యోహాను 20:24–29).
    బి. ఆయన వస్త్రములు తీసివేయబడడం, త్రోవ వెంట వెళ్ళేవారందరి కళ్ళబడడం (17 వ.).
    సి. ఆయన వస్త్రముల కొరకు చీట్లు వేయడం (18 వ.; మత్తయి 27:35; మార్కు 15:24; లూకా 23:34; యోహాను 19:24).
    డి. సైనికులును, మూకయు నిందించడం (6–8 వచనాలు; మత్తయి 27:39నుండి.; మార్కు 15:20, 29నుండి.).
    ఇ. యేసువారి శత్రువుల మాటలు (8 వ.; మత్తయి 27:43; లూకా 23:35).
    ఎఫ్. సిలువపై ఆయన కేక (1 వ.;మత్తయి 27:46; మార్కు 15:34).
    జి. "దప్పిగొనియున్నాను" అనే మాటలు (15 వ.; యోహాను 19:28–30).
2. యేసువారి మహిమను కూడా ఈ కీర్తన ఎదురు చూస్తుంది – ఆయన పునరుత్థానము, ఆయన ఆరోహణము, ఆయన రాజ్య స్థాపన, దాని అభివృద్ధి. హెబ్రీయులకు 2:12, 22వ వచనాన్ని కోట్ చేస్తుంది.

C. మన కొరకు పాఠాలు
1. యేసువారి మరణం దేవుని సంకల్పాన్ని అనుసరించింది, మన విమోచనను సాధింప సంకల్పింపబడింది. కీర్తన "ఎందుకు*?*" అనడంతో ఆరంభమౌతుంది. ఇప్పుడు "ఎందుకో" మనకు తెలుసు (యెషయా 53:6; 1 కొరింథీయులకు 15:4).
2. విశ్వాసము విధేయతలతో దేవుని యొక్క అద్భుతమైన ఏర్పాటును మనం *అంగీకరించవలసియుంది!*

ముగింపు

దావీదువలె, మంచి సమయాల్లో, చెడ్డ సమయాల్లో మనం మన విశ్వాసాన్ని కాపాడుకోవలసియుంటుంది. బాధలో ఆదరణయు, మన రక్షకునియందు వాగ్దానమును మనం కలిగియుండగలం.